క్లుప్తంగా

నేడు మంత్రి రాక

టేకుమట్ల(గోరికొత్తపల్లి): గోరికొత్తపల్లి మండలంలోని చెన్నాపూర్ సబ్‌స్టేషన్ శంకుస్థాపన, రామగుండాలపల్లి నుంచి చెంచుపల్లి వరకు బీటీ రోడ్డు శంకుస్థాపన గురువారం జరుగనుందని ఎంపీపీ పున్నం లక్ష్మీరవి ఒక ప్రకటనలో తెలిపారు.

సమస్యలు పరిష్కరించడంలో ప్రభుత్వం విఫలం

వెంకటాపురం(కె): విద్యారంగ సమస్యలను పరిష్కరించడంలో ప్రభుత్వం విఫలమైందని ఎస్ఎఫ్ఐ మండల కార్యవర్గ సభ్యుడు మిచ్చా గణేష్ అన్నారు. బుధవారం ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో చేపట్టిన రాష్ట్రవ్యాప్త బంద్‌లో భాగంగా మండలంలోని పాఠశాలలను బంద్ చేయించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పాఠశాలలో విద్యార్థులు పాఠ్యపుస్తకాలు, స్కూల్ యూనిఫామ్స్ ఇవ్వాలని అన్నారు. అనంతరం సమస్యలతో కూడిన వినతిపత్రాలను హెచ్ఎంలకు అందజేశారు. కార్యక్రమంలో నాయకులు చక్రపాణి, ఫణికుమార్, వంశీ, తదితరులు పాల్గొన్నారు.

రైతు బీమాకు దరఖాస్తు చేసుకోవాలి

కాటారం: అర్హత కలిగిన పట్టాదారులు ప్రభుత్వం ద్వారా ప్రవేశపెట్టిన రైతుబీమా పథకానికి దరఖాస్తు చేసుకోవాలని మండల వ్యవసాయాధికారి గిరి రామకృష్ణ తెలిపారు. 18 జూన్ 2023 లోపు కొత్తగా పట్టాదారు పాస్ పుస్తకాలు పొంది 18 నుంచి 59 సంవత్సరాల లోపు వయసు కలిగిన రైతులు అర్హులని పేర్కొన్నారు. దరఖాస్తు ఫారంతో పాటు పట్టాదారు పాస్‌పుస్తకం, ఆధార్‌కార్డు, నామిని ఆధార్ కార్డు జిరాక్స్‌లు జత చేయాలని ఏఓ సూచించారు. ఆగస్టు 5లోగా అర్హులైన దరఖాస్తులు సమర్పించాలని తెలిపారు.

కేసు నమోదు

మహదేవపూర్: మండలంలోని ఎడపల్లి గ్రామ సమీపంలో బుధవారం ఉదయం విశ్వసనీయ సమాచారం మేరకు 15 లీటర్ల గుడుంబాను తరలిస్తున్న వ్యక్తిని పట్టుకున్నారు. మల్హర్‌రావు మండలం అడువాలపల్లికి చెందిన అజ్మీరా శ్రీకాంత్ వద్ద 15 లీటర్ల గుడుంబాను స్వాధీనం చేసుకొని అతడిపై కేసు నమోదు చేసినట్లు ఎస్సై రాజ్‌కుమార్ తెలిపారు.

ఇసుక ట్రాక్టర్ స్వాధీనం

చిట్యాల: మండలంలోని మానేరు వాగు నుంచి అక్రమంగా తరలిస్తున్న ఇసుక ట్రాక్టర్‌ను సెకండ్ ఎస్సై ఎండీ.షాఖాన్ బుధవారం పట్టుకున్నారు. మండలంలోని అందుకుతండా గ్రామానికి చెందిన హట్కర్ రాకేష్ ఎలాంటి అనుమతి పత్రాలు లేకుండా ఇసుకను తరలిస్తుండగా కొత్తపేట శివారులో పట్టుబడినట్లు ఆయన తెలిపారు. దీంతో ఇసుక ట్రాక్టర్‌ను స్వాధీనం చేసుకుని అతనిపై కేసు నమోదు చేసినట్లు పేర్కొన్నారు. పోలీస్ సిబ్బంది సురేందర్, నవీన్, లింగన్న పాల్గొన్నారు.

విద్యార్థులకు టై, బెల్టుల పంపిణీ

మొగుళ్లపల్లి: మండలంలోని ముల్కలపల్లి ప్రాథమికోన్నత పాఠశాల విద్యార్థులకు స్థానిక సర్పంచ్ చదువు అన్నారెడ్డి బుధవారం టై, బెల్టులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులందరూ శ్రద్ధతో చదివి తల్లిదండ్రులకు, గ్రామానికి మంచి పేరు తీసుకురావాలని కోరారు. గ్రామాభివృద్ధితో పాటు పాఠశాల అభివృద్ధికి, విద్యార్థుల ఉన్నతికి తాను ఎల్లప్పుడూ కృషిచేస్తానని హామీ ఇచ్చారు. కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయుడు కోడెపాక రమేష్, ఉపాధ్యాయులు రాము, సుమలత, తదితరులు పాల్గొన్నారు.

పాఠశాలపై పర్యవేక్షణ కరవు

చిట్యాల: స్థానిక ఉన్నత పాఠశాలకు పర్యవేక్షణ కరువైందని ఏబీవీపీ ప్రాంత కార్యసమితి సభ్యులు వేల్పుల రాజ్‌కుమార్ అన్నారు. బుధవారం మండల కేంద్రంలో ఆయన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ ప్రాథమిక, ఉన్నత పాఠశాల ఆవరణంలో మద్యం, మత్తు, పదార్థాలను సేవించడం, పరిసర ప్రాంతాల్లో బహిర్భూమికి వెళ్లడం మూలంగా విద్యార్థులు అనేక అవస్థలు పడుతున్నా కనీసం సంబంధిత అధికారులు పట్టించుకోవడం లేదని ఆగ్రహం వ్యక్తం చేశారు. పాఠశాలకు గేటు ఏర్పాటు చేయాలని కోరారు. అలాగే పాఠశాల ఆవరణంలో ఉన్న మోటార్‌ను దొంగిలించే ప్రయత్నం చేసిన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని కోరారు. కార్యక్రమంలో ఏబీవీపీ నాయకులు శివ, చరణ్, స్టాలిన్, అభి తదితరులు పాల్గొన్నారు.

వర్షానికి కూలిన గుడి గోపురం బురుజు

చిట్యాల: మండలంలోని నైన్‌పాకలో వెలసిన నాపాక ఆలయం గుడి గోపురం బురుజు ఇటీవల కురిసిన వర్షానికి కూలిపోయింది. బురుజు ఇలా కూలిపోవడంతో గ్రామస్తులు ఆందోళన చెందుతున్నారు. గతంలో ఈ ఆలయం కోసం అప్పటి స్పీకర్ మధుసూదనాచారి నిధులు కేటాయించినా ఇప్పటి వరకు పనులు ప్రారంభించలేదు. పురావస్తు, ఎండోమెంట్ అధికారులు వచ్చి చూసివెళ్లి పోతున్నారే తప్ప ఆలయాన్ని పట్టించుకున్న పాపాన పోలేదు. సంబంధిత అధికారులు, ప్రజాప్రతినిధులు ఆలయ ఆభివృద్ధి కోసం కృషి చేయాలని భక్తులు కోరుతున్నారు.

రేవంత్‌రెడ్డి దిష్టిబొమ్మ దహనం


మల్హర్ : రేవంత్‌రెడ్డి దిష్టిబొమ్మను దహనం చేస్తున్న బీఆర్ఎస్ నాయకులు

మల్హర్: ఉచిత విద్యుత్ అవసరం లేదంటూ పీసీసీ చీఫ్ రేవంత్‌రెడ్డి చేసిన ప్రకటన నేపథ్యంలో బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ సూచనల మేరకు, పెద్దపల్లి జెడ్పీ చైర్మన్ పుట్ట మధు, భూపాలపల్లి జెడ్పీచైర్మన్ జక్కు శ్రీహర్షిణి రాకేష్‌ల ఆదేశాల మేరకు మండలంలోని తాడిచర్ల సెంటర్‌లో బుధవారం రేవంత్‌రెడ్డి దిష్టిబొమ్మను బీఆర్ఎస్ నాయకులు దహనం చేశారు. ఈ సందర్భంగా బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు కుంభం రాఘవరెడ్డి మాట్లాడుతూ రేవంత్‌రెడ్డి మాటలు తెలంగాణ రైతాంగం మీద విషం జిమ్మే విధంగా ఉన్నాయని ఆరోపించారు. 40 ఏళ్లు పాలించిన కాంగ్రెస్ నాయకుల రైతులకు మేలు చేసింది ఏమి లేదన్నారు. 24 గంటల విద్యుత్ అందించడంతో అనేక సంక్షేమ పథకాలు అందిస్తున్న రైతు బాంధవుడిగా కేసీఆర్ నిలుస్తున్నాడని స్పష్టం చేశారు. కార్యక్రమంలో పీఏసీఎస్ చైర్మన్ మల్క ప్రకాష్‌రావు, ఎంపీటీసీ రావుల కల్పన మొగిళి, నాయకులు కోట రవి, వాల యాదగిరిరావు, రాజయ్య, రాజేశ్వర్‌రావు, మధుసూదన్‌రావు, రామరావు తదితరులు పాల్గొన్నారు.

రేవంత్‌రెడ్డి వాఖ్యలపై బీఆర్ఎస్ ఆందోళన

కాటారం: టీపీసీసీ అధ్యక్షుడు రేవంత్‌రెడ్డి విద్యుత్ సరఫరాపై చేసిన వ్యాఖ్యలపై బీఆర్ఎస్ శ్రేణులు భగ్గుమన్నారు. మండల కేంద్రంలోని ప్రధాన కూడలిలో బీఆర్ఎస్ మంథని నియోజకవర్గ ఇన్‌చార్జ్, పెద్దపల్లి జెడ్పీ చైర్మన్ పుట్ట మధు, భూపాలపల్లి జెడ్పీ చైర్‌పర్సన్ జక్కు శ్రీహర్షిణిరాకేశ్ ఆదేశాల మేరకు బీఆర్ఎస్ మండల యూత్ అధ్యక్షుడు రామిళ్ల కిరణ్ ఆధ్వర్యంలో ఆందోళన చేపట్టారు. జాతీయ రహదారిపై బైఠాయించి నిరసన తెలిపారు. రేవంత్‌రెడ్డి దిష్టిబొమ్మను దహనం చేశారు. రేవంత్‌రెడ్డి తెలంగాణ రైతంగానికి బహిరంగ క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో పీఏసీఎస్ చైర్మన్ చల్ల నారాయణరెడ్డి, వైస్ చైర్మన్ దబ్బెట స్వామి, రైతుబంధు సమితి మండల అధ్యక్షుడు కుడుదుల రాజబాబు, నాయకులు భూపెల్లి రాజు, జోడు శ్రీనివాస్, బొద్దు రాజబాబు, గాలి సదువలి, ఐలి రాజబాబు, మండల లక్ష్మారెడ్డి, ముక్తి తిరుపతి, జక్కు శ్రావణ్, ఊర వెంకటేశ్వరరావు, కొండగొర్ల వెంకటస్వామి తదితరులు పాల్గొన్నారు.

రేవంత్‌రెడ్డి దిష్టిబొమ్మ దహనం

గణపురం : పీసీసీ అధ్యక్షుడు రేవంత్ రెడ్డి మాటలను నిరసిస్తూ మండల కేంద్రంలో బీఆర్ఎస్ మండల శాఖ ఆధ్వర్యంలో ధర్నా చేపట్టి రేవంత్ రెడ్డి బొమ్మ దహనం చేశారు. ఈ సందర్భంగా మండల అధ్యక్షుడు పాలసాని లక్ష్మీనర సింహారావు మట్లాడారు. కార్యక్రమంలో ఎంపీటీసీ మోటపోతుల శివశంకర్ గౌడ్, పీఎస్‌ఈఎస్ చైర్మన్ పోరెడ్డి పూర్ణచంద్రారెడ్డి, నాయకులు మోతె కర్ణాకర్ రెడ్డి, కసిరెడ్డి వెంకటరమణారెడ్డి, చింటు, సంపత్ పాల్గొన్నారు.


కాటారంలో..

రేవంత్‌రెడ్డి భేషరతుగా క్షమాపణ చెప్పాలి

టేకుమట్ల(రేగొండ): కాంగ్రెస్ హయాంలోనే కరెంట్ కష్టాలను రైతులు అనుభవించి తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్నారని బీఆర్ఎస్ మండల అధ్యక్షులు అన్నారు. రైతులకు కేవలం 3 గంటల విద్యుత్ చాలని మాట్లాడిన టీపీసీసీ అధ్యక్షుడు రేవంత్‌రెడ్డి వ్యాఖ్యలను బుధవారం ఖండించారు. ఇప్పటికైనా రేవంత్‌రెడ్డి భేషరతుగా క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీల అధ్యక్షులు, ఎంపీటీసీ బిక్షపతి, పీఏసీఎస్ వైస్ చైర్మెన్ సామల పాపిరెడ్డి, టౌన్ అధ్యక్షులు కొలెపాక బిక్షపతి, తదితరులు పాల్గొన్నారు.

మహాముత్తారం..

మహాముత్తారం: టీ పీసీసీ రేవంత్‌రెడ్డి విద్యుత్‌పై చేసిన వాఖ్యాలకు నిరసనగా బీఆర్ఎస్ నాయకుల ఆధ్వర్యంలో మహాముత్తారం మండలంలోని యామన్‌పల్లి ప్రధాన కూడలి వద్ద బుధవారం రేవంత్‌రెడ్డి దిష్టిబొమ్మను దహనం చేశారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు రాజు, పీఏసీఎస్ చైర్మన్ సోమ శాంతకుమార్, మాజీ జెడ్పీటీసీ మండల రాజిరెడ్డి, రైతు బంధు సమితి మండలాధ్యక్షుడు మార్క రాము, ఎంపీటీసీ శ్రీపతి సురేష్, నాయకులు తదితరులు ఉన్నారు.


గణపురంలో...


రేగొండలో ఏర్పాటు చేసిన సమావేశంలో మాట్లాడుతున్న రాజేందర్


మహాముత్తారం: దిష్టిబొమ్మ దహనం చేస్తున్న బీఆర్ఎస్ నాయకులు

రైతులను మోసం చేస్తున్న బీఆర్ఎస్


భూపాలపల్లి రూరల్ : గొల్లబుద్ధారంలో కేసీఆర్ దిష్టిబొమ్మను దహనం చేస్తున్న కాంగ్రెస్ శ్రేణులు


టేకుమట్ల : మంత్రి కేటీఆర్ దిష్టిబొమ్మను దహనం చేస్తున్న కాంగ్రెస్ నాయకులు


గణపురం : సబ్‌స్టేషన్‌ను ముట్టడించిన కాంగ్రెస్ శ్రేణులు

భూపాలపల్లి రూరల్ : రాష్ట్రంలో బీఆర్ఎస్ ప్రభుత్వం 24 గంటల ఉచిత విద్యుత్ పేరుతో రైతులను మోసం చేస్తుందని ఆరోపిస్తూ బుధవారం మండలంలోని గొల్ల బుద్ధారం గ్రామంలోని విద్యుత్ సబ్‌స్టేషన్ ఎదుట కాంగ్రెస్ నాయకులు నిరసన తెలిపి సీఎం కేసీఆర్ దిష్టిబొమ్మ దహనం చేశారు. ఈ సందర్భంగా పార్టీ మండల రూరల్ అధ్యక్షుడు సుంకరి రామచంద్రయ్య మాట్లాడుతూ కేసీఆర్ ప్రభుత్వం రాష్ట్రంలో ఎక్కడ కూడా నాణ్యమైన ఉచిత విద్యుత్ ఇవ్వడం లేదన్నారు. గొల్ల బుద్ధారం, న్యూలంబాడీ తండాకు చెందిన నాయకులు రాజన్న, రమేష్, రామరాజు, సైదులు, రాజ య్య, దీక్షకుంట అధ్యక్షుడు లక్ష్మయ్య పాల్గొన్నారు.

24 గంటల కరెంట్ బూటకం

మల్హర్: సీఎం కేసీఆర్ రైతులకు 24 గంటల కరెంట్ ఇచ్చే మాట బూటకమని కాంగ్రెస్ జిల్లా అధ్యక్షుడు అయిత ప్రకాష్‌రెడ్డి ఆరోపించారు. మండలంలోని తాడిచర్ల సబ్‌స్టేషన్ ఆవరణలో కాంగ్రెస్ మండల అధ్యక్షుడు బడితెల రాజయ్య ఆధ్వర్యంలో కాంగ్రెస్ శ్రేణులు బుధవారం ధర్నా నిర్వహించి, సీఎం కేసీఆర్ దిష్టి బొమ్మను దహనం చేశారు. అనంతరం ప్రకాష్‌రెడ్డి, ఎంపీపీ మల్హల్‌రావు ఎస్సీసెల్ జిల్లా అధ్యక్షుడు దండు రమేష్ మాట్లాడారు. కార్యక్రమంలో ఎంపీటీసీ నాగరాణి, మహిళ మండల అధ్యక్షురాలు రాజమ్మ, మండల యూత్ అధ్యక్షుడు కాంత్రి, ఎస్టీ మండల అధ్యక్షుడు బిక్షపతి, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

ఉచిత విద్యుత్ అందించిన ఘనత కాంగ్రెస్‌దే

టేకుమట్ల : రైతులకు ఉచిత విద్యుత్ అందించిన ఘనత కాంగ్రెస్ పార్టీకే సొంతమని పార్టీ మండల అధ్యక్షులు కోటగిరి సతీష్‌గౌడ్ అన్నారు. మండల కేంద్రంతో పాటు వెలిశాలలో సబ్‌స్టేషన్ల ఎదుట నిరసన తెలిపి కేటీఆర్ దిష్టిబొమ్మను దహనం చేశారు. యూత్ కాంగ్రెస్ జిల్లా అధ్యక్షుడు బండ శ్రీకాంత్, వీరేశం, సంపత్, సదానందం, రవీందర్, కిరణ్, రాజయ్య, కుమార్, అనిల్ పాల్గొన్నారు.

గోరికొత్తపల్లిలో..

రేవంత్‌రెడ్డిపై మంత్రి కేటీఆర్ చేసిన అనుచిత వ్యాఖ్యలకు నిరసనగా గోరికొత్తపల్లిలో కాంగ్రెస్ నాయకులు మంత్రి కేటీఆర్ దిష్టిబొమ్మను దహనం చేశారు. ఓంప్రకాష్, శ్రీరాం, రాజు, మధూకర్, బ్రహ్మం, ప్రభాకర్, సుదర్శన్, వీరస్వామి, శివాజీ, తదితరులు పాల్గొన్నారు.

గణపురం : కాంగ్రెస్ పార్టీ చేస్తున్న సత్యాగ్రహ దీక్ష నుంచి ప్రజల దృష్టిని మరల్చేందుకే బీఆర్ఎస్ అనవసర రాద్ధాంతం చేస్తుందని మండల పరిషత్ ఉపాధ్యక్షుడు అశోక్ ఆరోపించారు. కార్యక్రమంలో బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు వెంపటి భువనసుందర్, మండల ప్రధాన కార్యదర్శి కన్నెబోయిన కుమార్, సర్పంచ్‌లు ఆగంరావు, మాదం మమత, విజయఅశోక్ రెడ్డి, నాయకులు కృష్ణ, మల్లికార్జున్, స్వామి, రాజు, ప్రదీప్ పాల్గొన్నారు.

కాటారం: 24 గంటల ఉచిత కరెంట్ ఇస్తానని చెప్పిన బీఆర్ఎస్ ప్రభుత్వం కేవలం తొమ్మిది గంటల కరెంట్ ఇస్తూ రైతులను మోసం చేస్తుందని ఎంపీపీ పంతకాని సమ్మయ్య, కాంగ్రెస్ మండల అధ్యక్షుడు వేమునూరి ప్రభాకర్‌రెడ్డి ఆరోపించారు. కార్యక్రమంలో కాంగ్రెస్ మహిళా మండల అధ్యక్షురాలు జాడి మహేశ్వరీ, ఎంపీటీసీ హట్కర్ రూప, సర్పంచ్ ఆజ్మీర రఘురాంనాయక్, ఎస్సీ సెల్ అధ్యక్షుడు జి.రమేశ్, నాయకులు చీమల వెంకటస్వామి, కోసరి భాస్కర్, చీర్ల తిరుపతిరెడ్డి, పాల్గొన్నారు.

చిట్యాల: మండల కేంద్రంలోని విద్యుత్ సబ్‌స్టేషన్ ఎదుట సీఎం కేసీఆర్ దిష్టిబొమ్మను గూట్ల తిరుపతి ఆధ్వర్యంలో బుధవారం దహనం చేశారు. కార్యక్రమంలో కాంగ్రెస్ శ్రేణులు పాల్గొన్నారు.


కాటారం : దిష్టిబొమ్మ దహనం చేస్తున్న నాయకులు


చిట్యాలలో..

భోజన కార్మికుల సమస్యలు పరిష్కరించాలి


భూపాలపల్లి అర్బన్ : కలెక్టరేట్ ఎదుట దీక్ష చేస్తున్న మధ్యాహ్న భోజన కార్మికులు

భూపాలపల్లి అర్బన్: తెలంగాణ ప్రభుత్వం మధ్యాహ్న భోజన కార్మికుల సమస్యలను పరిష్కరించకుండా శ్రమ దోపిడీ చేస్తుందని సీపీఐ జిల్లా కార్యదర్శి కొరిమి రాజ్‌కుమార్ ఆరోపించారు. తెలంగాణ మధ్యాహ్న భోజన పథకం వర్కర్స్ యూనియన్(ఏఐటీయూసీ) ఆధ్వర్యంలో మూడు రోజుల పాటు చేపట్టిన సమ్మె బుధవారం ముగిసింది. కలెక్టర్ కార్యాలయం ఎదుట దీక్ష చేపడుతుండగా వారికి మద్దతు తెలిపారు. రాజ్‌కుమార్ మాట్లాడుతూ గత అసెంబ్లీ సమావేశాల్లో ముఖ్యమంత్రి కేసీఆర్ మధ్యాహ్న భోజన కార్మికులకు వేతనాలు పెంచుతున్నట్లు ప్రకటించారని తెలిపారు. కార్యక్రమంలో నాయకులు, మధ్యాహ్న భోజ న కార్మికులు సుగుణ, సతీష్, శ్రీకాంత్, రమేష్, భ వాని, భాగ్య, సుగుణ, భానుమతిలు పాల్గొన్నారు.

భోజనం వండిపెడుతున్న ఉపాధ్యాయులు

చిట్యాల: మండలంలోని ప్రాథమిక పాఠశాలలో పని చేస్తున్న ప్రధానోపాధ్యాయులు, సహోపాధ్యాయులు గోవింద సత్యనారాయణ, భగవాన్‌రెడ్డి విద్యార్థులకు మధ్యాహ్న భోజనం వండి పెడుతున్నారు. కార్మికుల సమస్యలను పరిష్కరించి న్యాయం చేయాలని తల్లిదండ్రులు కోరారు.

జీపీ కార్మికుల అర్ధనగ్న ప్రదర్శన


కాటారం : అర్ధనగ్న ప్రదర్శనతో నిరసన తెలుపుతున్న జీపీ కారోబార్లు, కార్మికులు


భూపాలపల్లి రూరల్‌లో..

టేకుమట్ల: గ్రామ పంచాయతీ సిబ్బంది న్యాయమైన డిమాండ్లను ప్రభుత్వం నెరవేర్చాలని కోరుతూ చేపట్టిన సమ్మె బుధవారం ఏడవ రోజుకు చేరుకుంది. ఈ సందర్భంగా ప్రభుత్వానికి వ్యతిరేకంగా మండల పరిషత్ కార్యాలయం ఎదుట అర్ధనగ్న ప్రదర్శన చేపట్టారు. జీపీ కార్మికులకు బీఎస్పీ మండల అధ్యక్షుడు సంగి రవి మద్దతు తెలిపారు. కార్యక్రమంలో మార్క శరత్‌బాబు, వినయ్‌సాగర్, ఓదెలు, మహేందర్, బాలయ్య పాల్గొన్నారు.

రేగొండలో..

జీపీ కార్మికుల చేస్తున్న సమ్మెకు బుధవారం ఉత్తర తెలంగాణ రాష్ట్ర సమితి రాష్ట్ర నాయకులు రాదండి దేవేందర్ మద్దతు తెలిపారు.

మహాముత్తారం: మండలకేంద్రంలో పంచాయతీ కార్మికులు చేపట్టిన నిరవధిక సమ్మెలో మండలంలోని వివిధ గ్రామాలకు చెందిన జీపీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

చిట్యాల: మండలంలోని జీపీ సిబ్బంది బుధవారం ఎంపీడీఓ కార్యాలయం వద్ద అర్ధనగ్న ప్రదర్శన చేపట్టారు. మండల అధ్యక్ష కార్యదర్శులు రాజేందర్, కుమార్ మాట్లాడారు. కార్యక్రమంలో జీపీ సిబ్బంది మొగిలి, కరుణాకర్, నరేష్, శంకర్, యుగేందర్, సమ్మక్క, సతీష్, సారక్క , రాజు పాల్గొన్నారు.

కాటారం: జీపీ కార్మికులు అర్ధనగ్న ప్రదర్శనతో తమ నిరసన తెలిపారు. కార్యక్రమంలో కారోబార్లు శ్రీనివాస్, మల్లేశ్, కొండయ్య, రవి, లక్ష్మినారాయణ, శశికుమార్, మహిళా కార్మికులు పాల్గొన్నారు.


మహాముత్తారం: సమ్మెలో పాల్గొన్న పంచాయతీ సిబ్బంది

సమ్మెకు సీపీఐ మద్దతు

మొగుళ్లపల్లి : రాష్ట్రప్రభుత్వం గ్రామపంచాయతీ కార్మికుల సమస్యలను సత్వరమే పరిష్కరించాలని సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యుడు పెరుమండ్ల రాజయ్య అన్నారు. బుధవారం ఎంపీడీఓ కార్యాలయం ఆవరణలో జీపీ సిబ్బంది చేపట్టిన నిరవధిక సమ్మెకు సీపీఐ మండల కార్యదర్శి గడ్డం రాజమొగిలి ఆధ్వర్యంలో ఆపార్టీ నాయకులు మద్దతు తెలిపారు. కార్యక్రమంలో సీపీఐ నాయకులు ఎండీ నభి, సుదమల్ల స్వామి, రాజయ్య పాల్గొన్నారు.

భూపాలపల్లి రూరల్: ఎంపీడీఓ కార్యాలయం ఎదుట చేపట్టిన సమ్మె బుధవారం నాటికి ఏడో రోజుకు చేరుకుంది. ఈ సందర్భంగా జేఏసీ నాయకులు శ్రీకాంత్ కుడుదుల వెంకటేష్, తాళ్లపల్లి శ్రీధర్ గౌడ్, అశోక్ మాట్లాడారు. కార్యక్రమంలో గ్రామపంచాయతీ సిబ్బంది పాల్గొన్నారు.

ఆర్యవైశ్య సంఘం మండల అధ్యక్షుడిగా ప్రదీప్


కమిటీని సన్మానిస్తున్న ఆర్యవైశ్య సంఘం నాయకులు


గణపురం : మండల ఆర్యవైశ్య సంఘం మండల కమిటీ అధ్యక్షుడిగా మండల కేంద్రానికి చెందిన దేసు ప్రదీప్‌ను బుధవారం ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఆర్యవైశ్య సంఘం జిల్లా అధ్యక్షుడు అయితె రమేశ్ ఆధ్వర్యంలో జరిగిన మండల ఆర్యవైశ్య సంఘం సమావేశంలో కమిటీని ఎనుకున్నారు. మండల ప్రధాన కార్యదర్శిగా రేణుకుంట్ల రాజబాబు, కోశాధికారిగా యాంసాని రాజన్న, గౌరవ అధ్యక్షుడిగా ఇమ్మడి వెంకన్న, ముఖ్య సలహాదారుడిగా రంగు ముక్తీశ్వర్, యువజన విభాగం అధ్యక్షుడిగా యామ సుధీర్, ప్రధాన కార్యదర్శిగా వెనిశెట్టి సదానందంతో కూడిన కమిటిని ఎన్నుకున్నారు. అనంతరం నూతన కమిటీ సభ్యులను ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో రాష్ట్ర నాయకులు సిరుప అనిల్, జిల్లా ప్రధానకార్యదర్శి పవిత్రం శ్రీనివాస్, జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ గర్రెపెల్లి అనిల్, గణపురం పట్టణ అధ్యక్షుడు కట్కూరి శ్రీనివాస్‌లు పాల్గొన్నారు.

సమావేశానికి తరలిన ఎమ్మార్పీఎస్ నాయకులు


సమావేశంలో ఎమ్మార్పీఎస్, ఎమ్మెస్పీ నాయకులు

కాటారం: ఎస్సీ రిజర్వేషన్ వర్గీకరణ చట్టబద్ధ సాధనకై వరంగల్‌లో బుధవారం నిర్వహించిన ఎమ్మార్పీఎస్, ఎంఎస్‌పీ అనుబంధ సంఘాల జాతీయ వర్గ కార్యవర్గ సమావేశానికి మండలంలోని ఎమ్మార్పీఎస్, ఎంఎస్‌పీ ముఖ్య నాయకులు తరలివెళ్లారు. సమావేశానికి వెళ్లిన వారిలో ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షుడు మంథెన చిరంజీవి, ఎంఎస్‌పీ ఇన్‌చార్జ్ చంద్రగిరి అశోక్, మండల కన్వీనర్ ఎస్‌కే వస్తాజ్, మండల వర్కింగ్ ప్రెసిడెంట్ గద్దల మహేశ్, కార్యదర్శి సాయి తదితరులు ఉన్నారు.

పోడు పట్టాల పంపిణీ



జీలపల్లిలో గిరిజనులకు పోడు పట్టాలు పంపిణీ చేస్తున్న సర్పంచ్

మహాముత్తారం: ప్రభుత్వం గిరిజనుల అభివృద్ధి కోసం గ్రామాల్లో గిరిజనులు పోడు వ్యవసాయం చేసుకుంటున్న గిరిజనులను గుర్తించి అధికారులతో సర్వే చేయించింది. అనంతరం వారికి పోడు పట్టాలను పంపిణీ చేసింది. అందులో భాగంగా బుధవారం మండలంలోని పెగడపల్లి, జీలపల్లి గ్రామపంచాయతీల్లో ఆయా గ్రామాల సర్పంచ్‌ల ఆధ్వర్యంలో ప్రభుత్వం సరఫరా చేసిన పోడు పట్టాలను గిరిజన లబ్ధిదారులకు అందజేశారు. అనంతరం కేసీఆర్ చిత్రపటానికి లబ్ధిదారులు పాలాభిషేకం చేశారు. సర్పంచ్‌లు, పాల్గొన్నారు.

అధికారుల నిర్లక్ష్యం.. అనాథ బాలుడి అదృశ్యం?

భూపాలపల్లి రూరల్: బాలల సంరక్షణ అధికారుల నిర్లక్ష్యంతో చత్తీస్‌గఢ్ రాష్ట్రానికి చెందిన 12 ఏళ్ల బాలుడు పోడియం జోగా అదృశ్యమైన సంఘటన ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది. వివరాల్లోకి వెళితే..జూన్ 3న బాలుడు రేగొండ నుంచి సైకిల్‌పై పరకాల వైపు వెళ్తుండగా రేగొండ పెట్రోల్‌బంకులో నీటి కోసం ఆగాడు. సిబ్బంది అనుమానంతో బాలుడిని రేగొండ పోలీసులకు అప్పగించారు. పోలీసులు బాలుడిని సంరక్షణ నిమిత్తం జిల్లా కేంద్రంలోని డీసీపీఓ సిబ్బందికి అప్పగించారు. సిబ్బంది సీడబ్ల్యూసీ ఆదేశాల మేరకు గణపురం మండలం గాంధీనగర్‌లో ఉన్న హోం ఆఫ్ లవ్‌లో ఉంచారు. జూన్ 4న బాలల సంరక్షణ అధికారులు బా లుడికి తల్లిదండ్రులు లేరని, బీజాపూర్ జిల్లా పటేల్ పరాలో అక్క, బావ దగ్గర ఉంటాడని తెలుసుకున్నారు. ఈ విషయాన్ని చత్తీస్‌గఢ్ బీజాపూర్ జిల్లాలోని డీసీపీఓ అధికారులకు వివరించారు. విచారణ నిమిత్తం బాలుడిని పంపించాల్సిందిగా అక్కడి అధికారులు కోరారు. బీజాపూర్ సమీపంలోకి వెళ్లగానే బాలుడు కాలకృత్యాలు కోసమని వాహనం దిగాడు. ఒక అధికారి బాలుడు సమీపంలో ఉన్నప్పటికీ ఆ బాలుడు అధికారుల కళ్లు కప్పి తప్పించుకున్నట్లు సమాచారం. దీంతో సీడబ్ల్యూసీ అధికారులతో కలిసి బీజాపూర్ పోలీస్‌స్టేషన్‌లో బాలుడు తప్పిపోయినట్లు ఫిర్యాదు చేసినట్లు సమాచారం. ఇప్పటికీ ఆ బాలుడు క్షేమంగా ఉన్నాడా లేదా అనేది చర్చనీయాంశంగా మారింది. అధికారుల నిర్లక్ష్యంపై విచారణ జరిపించి బాలుడి ఆచూకీ తెలిసేలా చర్యలు తీసుకోవాలని జిల్లా ప్రజలు కోరుతున్నారు.

విద్యాసంస్థల బంద్ విజయవంతం

భూపాలపల్లి అర్బన్: కార్పొరేట్ పాఠశాలలో ఫీజులను నియంత్రించాలని డిమాండ్ చేస్తూ ఏఐఎస్ఎఫ్ ఆధ్వర్యంలో బుధవారం నిర్వహించిన విద్యా సంస్థల బంద్ విజయవంతమైందని రాష్ట్ర ఉపాధ్యక్షుడు సోత్కు ప్రవీణ్ తెలిపారు. ఈ సందర్భంగా అంబేడ్కర్ సెంటర్‌లో విద్యార్థులతో కలిసి ధర్నా చేపట్టారు. అనంతరం ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం అవలంబిస్తున్న విద్యార్థి వ్యతిరేక విధానాలపైన ఆందోళన పోరాటాలు చేయడం జరుగుతుందన్నారు. పెండింగ్‌లో ఉన్న స్కాలర్‌షిప్, ఫీజు రీయింబర్స్‌మెంట్ విడుదల చేయాలని, యూనివర్సిటీలకు నిధులు కేటాయించాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో నాయకులు జోసెఫ్, సాయి, కృష్ణ, రమేష్‌చారి, పవన్, జుబేర్, వెంకటేష్‌లు పాల్గొన్నారు.


భూపాలపల్లి అర్బన్ : అంబేడ్కర్ సెంటర్‌లో ధర్నా చేస్తున్న విద్యార్థులు, ఏఐఎస్ఎఫ్ నాయకులు

చిట్యాల : మండల కేంద్రంలోని విద్యా రంగ సమస్యలను పరిష్కరించాలని కోరుతూ ఏబీఎస్ఎఫ్ జిల్లా అధ్యక్షుడు గోల్కొండ సురేశ్ ఆధ్వర్యంలో బుధవారం మండల కేంద్రంలోని పలు విద్యాసంస్థలు బంద్ చేశారు. కార్యక్రమంలో పవన్, సంజూ, సతీష్, రాకేష్, తదితరులు పాల్గొన్నారు.